


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 11 ఆగష్టు 2024 9 పేజీలు




# ఆగని గుట్కా దందా..!




- తూతూ మంత్రంగా దాడులు
- బానిసగా మారుతున్న యువత
- పేదల జీవితాలతో చెలగాటం
- సరిహద్దు ప్రాంతాల నుండి భారీగా దిగుమతి

సూర్య, కాల్వ శ్రీరాంపూర్

నిషేధం విధించినా.. గుట్కా దందా మాత్రం ఆగడం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా అమ్మకాలు సరఫరాపై గత రెండు నెలల క్రితం ఏడాది పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం అందరిలోనూ ఆనందం నింపింది. అలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందో లేదో.. ఇలా పోలీసులు దాడులు మొదలెట్టారు. కానీ ఆ దాడులు మాత్రం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలాయి. 2లో

### కరీంనగర్ కమిషనరేట్‌లో 2లో

## నార్కోటిక్ సెల్ కార్యాలయం ఏర్పాటు

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్
- నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- నార్కోటిక్ జాగిలం (లియో)తో జిల్లా కేంద్రంలో తనిఖీలు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి





## సూర్య కథనానికి స్పందన

- తిప్పాయపల్లి గ్రామాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎం హెచ్ వో శ్రీనివాస్

సూర్య, కొడిమ్యాల

శుక్రవారం తిప్పాయపల్లి లో విజృంభిస్తున్న డెంగ్యూ అనే శీర్షిక సూర్య పత్రిక లో ప్రచురణ కావడం జరిగింది. దీనికి స్పందించిన జిల్లా ఉప వైద్య ఆరోగ్య (మిగతా 8లో)

సూర్య ఎఫెక్ట్



## సూర్య కథనానికి స్పందన




సూర్య, మల్లాపూర్ 2లో










# ఆగని గుట్కా దందా..!?

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి జిల్లాలో పోలీసులు నిషేధిత పొగాకు ఉత్పత్తులపై కొరడా ఝులిపించడం, పోలీసులు, ఎన్ ఫోర్స్ మెంట్ శాఖల హడావుడి చూసి ప్రజలు సంబరపడ్డారు. అయితే ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు అమలు చేస్తున్న తీరుకు శభాష్ అంటూ.. మెచ్చుకున్నారు.

**అనుకున్నదే జరిగింది..!**

ప్రభుత్వ నిర్ణయంతో ఎప్పటిలానే కొన్నాళ్లు గుట్కా విక్రయాలపై ఉక్కు పాదం మోపి ఆగమాగం చేసి.. తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి వదిలేస్తారేమో.. అని ఆరోజు వచ్చిన అనుమానాలే నేడు నిజమవుతున్నాయి. గతంలో పలు సందర్భాల్లో ఇదే తంతు జరిగింది దీనివల్ల సామాన్యుల, మధ్య తరగతి ప్రజల జేబులు గుల్లలు కాగా అధికారుల, వ్యాపారుల జేబులు గలగల లాడాయి.

**కాసుల వర్షం కురిపిస్తున్న దందా..**

గుట్కా, తంబాకు మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు నిషేధం విధించడంతో అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది. ఇదే అదనుగా భావించిన గుట్కా డాన్ లు మరింత రెచ్చిపోతున్నారు. పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా గుట్కా దందాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. పక్క రాష్ట్రాల నుండి గుట్కా పెద్ద ఎత్తున మండలంలోకి దిగుమతి అవుతున్నట్లు సమాచారం.

**అడ్డు అదుపు లేని సరఫరా, విక్రయాలు.**

కాల్వశ్రీరాంపూర్ మండలంతోపాటు జిల్లా, మారుమూల పల్లెలతోపాటు పట్టణాల్లో గుట్కా వ్యాపారంతో యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గుట్కాలను ఎక్కువగా వినియోగించేది సామాన్య, మధ్య తరగతికి చెందిన ప్రజలే కావడంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. భయంకరమైన క్యాన్సర్ వ్యాధి బారిన పడతారు. గతంలో సైతం ఈ వ్యాధితో మృతి చెందిన సంఘటనలున్నాయి. ఏది ఏమైనప్పటికి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమైన గుట్కా వ్యాపారాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ప్రజల్లో భావిస్తున్నారు.

**గుట్కాకు బానిసలుగా యువత.**

మండలంలో జోరుగా గుట్కా విక్రయాలు జరగడంతో గుట్కాను తిని యువత భయంకరమైన వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి బారిన పడుతున్న యువత ప్రాణాలకు భరోసా లేకుండా పోయింది. 18 ఏళ్లు కూడా నిండని వారికి కూడా గుట్కాలు విక్రయించడంతో భావితరం కూడా గుట్కాలకు బానిసలుగా మారుతున్నారు. గుట్కాలు తినడం వల్ల ప్రాణంతక కాన్సర్ మహమ్మారి భారిన పడే అవకాశం ఉందని తెలిసినా లెక్క చేయకుండా మగవారు తినడంతో కుటుంబంలోని భార్య, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుట్కా మూలంగా కొందరు భర్త ఆరోగ్యం దెబ్బ తినడం కారణంగా ఆర్థిక స్థోమత లేక వైద్యం చేయించుకోలేక ప్రాణ నష్టం జరుగుతున్నా ఏమీ చేయలేని పరిస్థితులూ ఉన్నాయి. గుట్కా అమ్మకాల విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని పూర్తి నిషేధం విధించాలని ప్రజల నుండి పెద్ద ఎత్తున అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**సరిహద్దు ప్రాంతాల నుంచి దిగుమతి.**

ఉమ్మడి జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో పోలీసుల కళ్లుగప్పి లారీల ద్వారా జిల్లాలోని పట్టణ ప్రాంతంలో నిల్వచేసి పక్క మండలాలకు వీలును బట్టి చేరవేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు సమాచారం.

కాల్వ శ్రీరాంపూర్ మండలానికి కరీంనగర్, పెద్దపల్లి, గోదావరి ఖని, మంథని, సుల్తానాబాద్ తదితర పట్టణాల నుండి నిత్యం కార్లు, బైకులపై తెచ్చి మండలంలోని అన్ని గ్రామాల్లోని కిరాణం, టేల షాపుల్లో చేరవేస్తుండడంతో "ఎక్కడ బడితే అక్కడే నువ్వు కనబడుతూ ఉంటే" అన్న చందంగా దర్శనమిస్తున్నాయి. మండలంలోని ఆయా కిరాణా షాపుల్లోకి సామాగ్రి తెస్తూ గుట్టు చప్పుడు కాకుండా అందులోనే గుట్కా ప్యాకెట్లు సంచులను చేరవేస్తున్నారు. మండలంలో సుమారు గుట్కా దొరకని షాప్ ఉండదంటే అతిశయోక్తి కాదనేలా పరిస్థితి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిషేధం పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నారు.

# కరీంనగర్ కమిషనరేట్ లో నార్కోటిక్ సెల్ కార్యాలయం ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీసు కమిషనరేట్ లో నిషేధిత గంజాయి మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు శనివారంనాడు బస్టాండ్ లోని పార్సెల్ ఆఫీసు,కిరాణా షాపులలో, పాన్ షాప్ హోస్టల్స్ , అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి పోలీస్ తనిఖీలు నిర్వహించారని కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో కరీంనగర్ వన్ టౌన్ సీఐ సరిలాల్ మరియు సిబ్బందితో పాటు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జగిలాం (లియో) తో డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ ఏ శంకర్ కలిసి బస్టాండ్ , పలు పార్సెల్ ఆఫీసులు, కిరణా షాపుల్లో , పాన్ షాప్ మొదలగు ప్రాంతలు మరియు కొన్ని అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేక మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు తమవంతు భాద్యతగా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకి తెలియజేయాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు ఇక మీదట నిరంతరం కొనసాగుతాయని పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆదరించండి

### - వల్లకాటి రాజీ కుమార్

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘ సోదరులు ఆదరించాలని రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థి వల్లకాటి రాజ్ కుమార్ కోరారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరిమహేందర్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి అధ్యక్షతన ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారం సమావేశానికి హాజరైన రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికశ్రీ ఈ నెల 18న జరగనున్న ఎన్నికలలో మగ్గం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. హైదరాబాద్ లోని తన సొంత స్థలంలో పద్మశాలీలకు శాశ్వత భవన నిర్మాణానికి ఏర్పాటు చేసేందుకు తోడ్పాటు అందిస్తానని, 52 సంవత్సరాలు దాటిన ప్రతి పద్మశాలికి ప్రభుత్వం నుండి పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, పద్మశాలీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజకుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మెరుగు యాదగిరి, జిల్లా సంఘం నాయకులు కొలిపాక సత్తయ్య, సామల హరికృష్ణ, బూర్ల ధనుంజయ్, తుమ్మ రాములు, సామల రాజేంద్రప్రసాద్, అడిచెర్ల స్వతంత్ర్య కుమార్, దూడం ఆంజనేయులు, మెర్గు వెంకటేష్, దూడం లింగమూర్తి, యెల్లె రాజు, సుంక శ్రీధర్, జంజిరాల లక్ష్మణ్, అరుణ్, శివ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ అధికారులను కలిసిన బిజెపి నాయకులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ హెచ్ఆర్ విభాగం అధికారులను శనివారం ఇక్కడ బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కలిసి ప్రజల్లో జాతీయ జాతీయ భావాన్ని పెంపొందించేందుకు 5000 జాతీయ జెండాలు ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ ఆగస్టు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటిపై మన జాతీయ జెండాను ఎగురవేయాలనే ఆలోచన మేరకు జాతీయ జెండాలను కోరడం జరుగుతుందని చెప్పారు. రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా గర్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలనే చేపడుతున్న ఇట్టి కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు తమకు సహకరించాలని లావణ్య విజ్ఞప్తి చేశారు. ఎన్టీపీసీ అధికారులను కలిసిన వారిలో బిజెపి పార్టీ అనుబంధ ఎస్సీ మోర్చా స్టేట్ జనరల్ సెక్రెటరీ కాసిపేట శివాజీ, బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీ నరసయ్య తదితరులు ఉన్నారు. అనంతరం 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి బిజెపి పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు.



## సూర్య కథనానికి స్పందన

**సూర్య మల్లాపూర్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని 'ఇదేనా స్వచ్ఛదనం పచ్చదనం' అనే శీర్షికన నేటి దినపత్రిక సూర్య లో శుక్రవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని గురుకులం, కస్తూర్బా, ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు, గొర్రెపల్లి, సంగెం పాఠశాల ఆవరణల్లో శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. వెనువెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేపట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు నేటి దినపత్రిక సూర్య కు కృతజ్ఞతలు తెలిపారు

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన అల్ఫోర్స్ విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కరాటే అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి పొందిన యుద్ధక్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జి.ఆర్.ఆర్ కరాటే అకాడమి వారు నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్షిప్లో మల్యాల ఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి విద్యార్థులు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని తెలిపారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాల వలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ రకాల క్రీడా పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాలు సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని,ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాజశ్రీ కన్వెన్షన్లో నిర్వహించినటువంటి జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందిన క్రీడాకారులు కె అశ్వథామ , జి శ్రీహర్ష, కె చరిత్ కరాటేలోని కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకాలు కైవసం చేసుకున్నారని జి అఖిల్ , ప్రహలాదిక్య రజత పథకాల్ని, రీషిత్ కాంస్య పథకాన్ని గెల్చుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం శివాజీ నగర్ కు చెందిన పాతూరి సురేష్ రెడ్డి వనజ ల కూతురు సాత్విక రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన సిపిజె ట్ 2024 ప్రవేశ పరీక్షలో ఎమ్మెస్సీ స్టాటస్టిక్స్ లో స్టేట్ 7వ ర్యాంక్ సాధించడం జరిగింది.కాగ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన సాత్విక రెడ్డిని సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. సాత్విక రెడ్డి రాయికల్ మండలాన్ని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసినందుకు ఆమెను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు పటేల్ శివారెడ్డి,ఉపాధ్యక్షుడు జిల్లాల సూర్యం రెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కిరణ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు,యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## లెజెండరీ అవార్డు అందుకున్నా జర్నలిస్ట్ సురేష్.

**సూర్య,రాయికల్**



ప్రముఖ సేవా సంస్థ అయినా అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, స్వాతంత్రం సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక దినాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించి ప్రతిభ వంతులకు లెజెండరి అవార్డులు ప్రధానం హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖులు,విశిష్ట అతిథుల చేతుల మీదుగా జరిగింది.కాగ రాయికల్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ గంగాధరి సురేష్ కోడి రామకృష్ణ లెజెండ్ అవార్డును జాతీయ బీసీ కమిషన్ నాయకులు వకలాభరణం కృష్ణమూర్తి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సభ్యుల చేతుల మీదుగా అందుకున్నారు.ఇట్టి సందర్భంగా సురేష్ నీ పలువురు జర్నలిస్టులు,అధికారులు,ప్రజా ప్రతినిధుకు అభినందించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 11 ఆగష్టు 2024


## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడం దురదృష్టకరం

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం శనివారం ఎనిమిదో రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ జర్నలిస్టులు చేపడుతున్న నిరసన శిబిరానికి హాజరై మాట్లాడుతూ జర్నలిస్టులు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటి వారికి అన్యాయం జరగడం బాధాకరమన్నారు. గతంలో చాలాసార్లు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కొరకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేశానని కొందరి వల్ల సాధ్యపడలేక పోయిందన్నారు. అది మీ అందరికీ తెలుసన్నారు ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు సాధించే వరకు మీ వెన్నంటే ఉంటానని అన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు అనుకుంటే అది సమస్యే కాదన్నారు. ఈ



సమస్యపై కావాలని దృష్టి పెడుతలేరన్నారు. నాయకులు జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావ్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాజీ జడ్పిటిసిలు జలంధర్, భూమన్న, సింగిల్ విండో చైర్మన్ మాధవరావు,పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసపట్ల లక్ష్మీ నారాయణ మున్సిపల్ కౌన్సిలర్ అనుముల్ల జయశ్రీ రఘు గుంటి గంగారం రాపర్తి పర్తి రవి సామల్ల సతీష్ రామచందర్ స్వర్ణకార సంఘం, బులియన్ అసోసియేషన్ నాయకులు గన్నేరువరం బుచ్చయ్య ముమ్మడి నాగభూషణం శేఖర్ గంగాధర్ గిరి ప్రవీణ్ రమేష్ భాస్కర్ వెంకటేశ్వర్లు జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. పి ఆర్ టి నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు, వేణుగోపాలరావు, మల్లారెడ్డి టి పి టి ఫ్ నాయకులు యాద రామకృష్ణ దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు,పి కమలాకర్ రెడ్డి, గుడమల్లారెడ్డి, బైరి రాజేష్ గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య, బెజ్జంకి సంపూర్ణ చారి, సిరిసిల్ల వేణుగోపాల్, జహీరుద్దీన్ హనుమంత్ పటేల్, కే లక్ష్మారెడ్డి కోల హరీష్ గౌడ్, కడార్ల రంజిత్, మండలోజు ప్రసాద్ లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో,టి. యు.యూ.డబ్ల్యూ.జే, జగిత్యాలజిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, ఏ.ప్రదీప్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరణించిన విద్యార్థుల కుటుంబానికి న్యాయం చేయాలి

**సూర్య జగిత్యాల**

మెట్టుపల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు గురుకుల పాఠశాలలో నిన్న మృతి చెందిన అనిరుద్, గత వారం రోజుల క్రితం మరణించిన గుణ ఆదిత్య కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు, ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల కేంద్రంలోని ప్రధాన రహదారి మీద ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ నిన్నటి రోజున పెద్దాపూర్ గురుకుల క్యాంపులో అనురుద్ విద్యార్థి పాముకాటుతో మరణించిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా అధికారులు పాము కాటును కప్పిపుచ్చే విధంగా ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే పాఠశాలలో గుణ ఆదిత్య అనే విద్యార్థి చనిపోయి పది రోజులు గడవకముందే మరొక విద్యార్థి అనిరుద్ చనిపోవడం



బాధాకరం.అయినప్పటికీ ఈ ఘటనలపై జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు. అలాగే.నిన్నటి రోజు మరో విద్యార్థి చనిపోయిన తరువాత చెట్ల పొదలను చెత్త చెద్దరం ను తొలగించడం ప్రభుత్వము, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. చనిపోయిన తరువాత రావడం సమస్యలను గాలికి వదిలేయడమే దీనికి ముఖ్య కారణం అని అన్నారు. అలాగే తరగతి గదిలోనే దేశ భవిష్యతు రూపు దిద్దుకుంటుంది. అని చెప్పుకునే రోజు నుండి తరగతి గదిలోనే విద్యార్థులు చనిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో 36 మంది విద్యార్థులు మరణించడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఈ మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ తో విచారణ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడి హాస్టల యొక్క గురుకులాల పరిస్థితిని మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని లేని పక్షంలో రాష్ట్రంలో మంత్రులను ముఖ్యమంత్రిని ఎక్కడ తిరగనివ్వమని ప్రభుత్వాన్ని గద్దె దింపడానికైనా వెనకడుగు వేయమని హెచ్చరించారు.అలాగే జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ కి పక్కన ఉన్న ఉన్న గురుకులంలో కనీస మౌలిక వసతి లేక చెత్తాచెదారంతో టాయిలెట్ సరిపోక విద్యార్థులు బయటనే స్థానం చేస్తే కలెక్టర్50 దీనిపైన స్పందించకపోవడం బాధాకరమైన విషయం వెంటనే ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ నీరటి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాడవేనీ సునీల్,నాయకులు హరీష్ నిఖిల్ అభిషేక్ విగ్నేష్ శివ ప్రణయ్ హర్షవర్ధన్ విష్ణు మనోజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెగ్యులర్ డిఇఓ పోస్ట్ మంజూరు చేయాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఎస్టీయు నాయకుల వినతి**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాకు వెంటనే రెగ్యులర్ జిల్లా విద్యాధికారి పోస్టు మంజూరు చేసి రెగ్యులర్ డిఇఓ ను నియమించాలని స్టేట్ టీచర్స్ యూనియన్, ఎస్టియు జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ని శనివారం వారి నివాసంలో ఎస్టియు నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా కేవలం విద్యాశాఖకు మాత్రమే రెగ్యులర్ డిఇఓ పోస్ట్ మంజూరు కాక , రెగ్యులర్ డిఇఓ లు లేక అదనపు బాధ్యతలతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. ప్రతీ డివిజన్ కు ఉప విద్యాధికారి ( డిప్యూటీ ఇఓ ) పోస్ట్ కూడా మంజూరు చేసి పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ లు గా, డైట్ లెక్చరర్ లు గా, డి ఇ ఓ, డిప్యూటీ ఈవోలుగా, ఎంఈఓ లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నిలుపుదల చేసిన ఉపాధ్యాయులకు నెలనెలా పదోన్నతుల జీవో నెంబర్ 67 ను పునరుద్ధరించి వెంటనే అమలు చేయాలని కోరారు. అప్ గ్రేడేషన్ కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాల చేత ఖాళీగా ఉన్న 900 ల స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులను అర్హత గల ఎస్ జి టి, పండితులకు ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఇటీవల బదిలీల ప్రక్రియ సజావుగా పూర్తి చేసినందుకు, పాఠశాలల పరిశుభ్రతకై సర్వీస్ పర్సన్ ల నియామకానికి, పాఠశాలలకు ఉచిత విద్యుత్ కల్పిస్తామని చేసిన సీఎం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు పుష్పగుచ్ఛం సమర్పించి శాలువాతో సత్కరించారు.



## ప్రజల శ్రేయస్సు కోసం జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ప్రజల శ్రేయస్సు కోసం జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ పరిధిలోని టి ఆర్ నగర్ లో పట్టణ ప్రగతి నిదులు 35 లక్షలతో ఏర్పాటు చేసిన జంతు సంరక్షణ కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ప్రారంభం కొంత ఆలస్యం అయిందన్నారు..కుక్కలకు కుటుంబ నియంత్రణ కోసం జంతు సంరక్షణ కేంద్రం దోహధపడుతుందని వివరించారు. ఇక్కడ ప్రతి రోజూ 16 కుక్కలకు శస్త్ర చికిత్స చేయటం జరుగుతుందన్నారు. జిల్లా లోనే మొదటి జంతు సంరక్షణ కేంద్రం జగిత్యాల లో ఏర్పాటు చేశామన్నారు. జగిత్యాల పట్టణ సమస్యలు వివిధ వార్త పత్రికలో,నాయకులు ద్వారా తెలుసుకొని కేంద్రం ఏర్పాటుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. అధికారులు,ప్రజా ప్రతినిదులు,స్థానిక ప్రజల సహకారం తోనే జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.నరేష్, కమిషనర్ సమ్మయ్య,స్థానిక కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్,చాంద్ పాషా, డి ఈ యాదగిరి, ఏ వో శ్రీనివాస్, కౌన్సిలర్ లు,వార్డు నాయకులు, మహిళలు, యువకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద వాటర్ ట్యాంక్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని నూకపల్లి శివార్లలో సరస్వతి గుట్ట పైన డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల కోసం 14 కోట్ల తో నిర్మిస్తున్న 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్, పైప్ లైన్ నిర్మాణ పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆదువల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి శనివారం పరిశీలించారు. గత 500 ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, 4500 డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు సరస్వతి గుట్ట పైన 14 లక్షల లీటర్ల ట్యాంక్ ఏర్పాటు ద్వారా లబ్ధిచేకూరనుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ సమ్మయ్య, డి ఈ జలంధర్ రెడ్డి,కౌన్సిలర్ లు, నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

**- ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన నాయకులు**

**సూర్య,రాయికల్**



తెలంగాణ సమగ్ర శిక్ష అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ కుడుకల రవీందర్ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ కి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.విద్యాశాఖలో గత 15 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజేషన్ చేస్తూ,రెగ్యులరైజేషన్ అయ్యేంతవరకు మినిమం పే స్కేల్ అమలు చేయాలని,గత 15 సంవత్సరాల కాలంగా విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇస్తూ,ప్రమాదంలో గాయపడిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి యాజమాన్యం తీసుకువచ్చిన పెనాల్టీ సర్క్యులర్ ను రద్దు చేయుటకు అంగీకారం

### -డైరెక్టర్ ఎన్.వి.కే శ్రీనివాస్ కు కృతజ్ఞతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి యాజమాన్యం తీసుకువచ్చిన పెనాల్టీ సర్క్యులర్ ను రద్దు చేయుటకు అంగీకారం కుదిరిందని యూనియన్ నాయకులు తెలిపారు. సింగరేణి యాజమాన్యం పెనాల్టీల పేరిట సర్క్యులర్ జారీ చేసిన నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు తనకు ఆరోగ్యం బాగా లేకపోయినా, ఇంటిలో కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఇబ్బంది ఉండి డ్యూటీకి రాకపోయినా, గైర్హాజరు పేరిట సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ బిల్లులో పెనాల్టీ పేరిట రికవరీ చేస్తుంది. రికవరీ చేయ డం వలన చాలామంది కార్మికులు చేసిన మాస్టర్ వేతనం నుండి పెనాల్టీలను సంబంధిత కాంట్రాక్టర్స్ కార్మికులవద్ద రికవరీ చేయడం వల్ల ఆర్థికంగా



చాలా నష్టపోతున్నారు. ఇట్టి విషయంపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర కమిటీ సింగరేణి చైర్మన్ దృష్టికి, డైరెక్టర్స్ ఎన్.వి.కే శ్రీనివాస్, డైరెక్టర్, (పి పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి,జీఎం సివిల్, జిఎం పర్సనల్, స్థానిక ఏరియా జీఎం ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. శుక్రవారం రోజున కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్ ను, జీఎం సివిల్ సూర్యనారాయణను వెళ్లి రామగుండం ఆర్జీ-1, ఆర్జీ 3 కాంట్రాక్టర్లు, ఐ.ఎఫ్.టి.యు యూనియన్ నాయకులం కలిసి, వీరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఈ అధికారులు పెనాల్టీని రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. ఇట్టి విషయాన్ని అర్జీ -3 సివిల్ విభాగంలో మీటింగ్ నిర్వహించి కొత్తగూడెంలో జరిగిన అంశాన్ని కార్మికులకు తెలియజేయడం జరిగింది. ఈ మీటింగ్ లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, డి.సదయ్య, పి.రాంబాబు, ఏ.నరేష్, నల్ల శ్రీనివాస్, కే.నవీన్, క్రాంతి, కుమార్, టి.ప్రశాంత్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే జన నాడి

### - దుద్దిళ్ల శ్రీను బాబు

**సూర్య, మంథని రూరల్**



గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి అక్కడిక్కడే సమస్యలను పరిష్కరిం చడం కోసమే జననాడి కార్య్ర కమాన్ని నిర్వహిస్తున్నట్లు దుద్దిళ్ల శ్రీను బాబు తెలిపారు. శనివారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శ్రీను బాబు జననాడి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకోని సమస్య పరిష్కార దిశగా కొనసాగారు.గుంజపడుగు లో ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు.ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలల్లో సగానికి పైగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. మిగతా సమస్యలను డైరీలో నమోదు చేసుకొని త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఆనారోగ్యం గా ఉన్న ప్రజల వివరాలు తెలుసుకొని పలాన రోజు పేషెంట్ వస్తారు పేషెంట్ వివరాలు గురుంచి ఆసుపత్రి సిబ్బంది తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన కొనసాగిస్తుం దన్నారు.ఎన్నికలల్లో ఇచ్చిన హామీల మేరకు వాగ్దానాన్ని నెరవేరస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నారన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.గ్రామ ప్రజల యోగ క్షేమాలను ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రామ సురేష్ రెడ్డి, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీల్లో జిలిటెన్ స్టిక్స్ వాడకంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లాలో అనుమతులు లేని క్వారీల్లో అక్రమంగా ఎలాక్ట్రికల్ జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు వినియోగిస్తూ పేలుళ్లకు పాల్పడుతున్నారని ముత్తారం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బండ క్వారీల్లో పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి పేల్చడం వల్ల భయానక శబ్దాలతో సమీప ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అనుమతులు లేకున్నా పేలుడు పదార్థాలు వినియోగించి క్వారీల నిర్వాహకులు ఇష్టానుసారంగా బండలను పేల్చుతున్నారని విమర్శించారు. శక్తివంతమైన పేలుడు పదార్థాలు సంఘ విద్రోహ శక్తులకు చేరితే ప్రమాదం ఊహించడం కష్టమని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా ఎలక్ట్రికల్ పేలుడు పదార్థాలు వాడుతున్న క్వారీల నిర్వాహకులపై, సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.



## 13న జరిగే విజయ దండోరా జయప్రదం చేయాలి

### - హైదారాబాద్ లో లక్ష డప్పులతో మందకృష్ణకు స్వాగతం.

**సూర్య-పెద్దపల్లి టౌన్**

మూడు దశాబ్దాల నిర్విరామ త్యాగపూరిత పోరాటాల ద్వారా మాదిగ జాతికి విజయం అందించి ఢిల్లీ నుండి ఈనెల 13న హైదరాబాద్ గడ్డపై అడుగుపెట్టబోతున్న మహాజన ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు లక్ష డప్పులతో స్వాగతం పలుకుదామని ఎం ఎస్ పి జిల్లా అద్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యావత్ మాదిగ జాతి ఈనెల 13న చేరుకోవాలని పిలుపునిచ్చారు. విజయంలో జిల్లాలోని మాదిగలు పాలుపంచుకోవాలని కోరారు. సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల నరేష్ మాదిగ, తాండ్ర శీను మాదిగ, రామస్వామి మాదిగ, కలువల మల్లేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు పట్టని ప్రయివేటు విద్యాసంస్థలు

### -ఏబివిపి విభాగ్ కన్వీనర్ అజయ్..

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ప్రతీనెల రెండవ శనివారం విద్యాసంస్థలు అన్నీ సెలవుదినంగా పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను జిల్లాలోని పలు ప్రయివేటు విద్యాసంస్థలు అమలు పరచకపోవడం పట్ల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలకు విద్యాశాఖ అధికారులు గులాంగిరి చేస్తున్నారని, కళ్ళెదుటే నిబంధనల ఉల్లంఘన యధేచ్ఛగా జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోవడంలేదని ఆరోపించారు. ప్రయివేటు విద్యాసంస్థల వైఖరిపై ఫిర్యాదులు చేసినా అధికారులు పాటించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనల్కు విరుద్ధంగా తరగతులు నడిపిన విద్యాసంస్థలపై, చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని అజయ్ డిమాండ్ చేశారు.

## నూతన ఎస్.ఐ గా చంద్రకుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి నూతన ఎస్.ఐ గా పెట్టం. చంద్రకుమార్ ను నియమిస్తూ రామగుండం సీపీ శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన రామగుండం కమిషనరేట్ నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్.ఐ కాట్రపు సందీప్ కుమార్ గోదావరిఖని వన్ టౌన్ కు బదిలీ అయ్యారు.

## ఆర్జీ-3 ఇంచార్జ్ ఎస్.ఎస్.ఓ గా కోలా

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఇంచార్జ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఎస్.ఎస్.ఓ) గా కోలా శ్రీనివాస్ శనివారం నియమించారు. ఈయన ఆర్జీ-3 భూసేకరణ లో అస్సిటెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్.ఎస్. ఓ ఇనుగాల లక్ష్మీ నారాయణ బదిలీ అయ్యారు.

## మాజీ సర్పంచ్ తల్లి మృతి...పలువురు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి మృతి చెందింది. శనివారం ఈ విషయం తెలుసుకొని పలువురు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆర్జీ-3 ఏస్ఓటూ జీఎం గుంజపడుగు.రఘుపతి, రామగిరి మండల ఆర్ఎంపీ ల సంఘం అధ్యక్షుడు డా. బుద్దుల జగన్, బోడిగే.శ్రీధర్,చింతం కిరణ్,బుద్ధుల రవి, బొద్దుల సురేష్ పరామర్శించారు.

## ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ కు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ని శనివారం అడ్రియాల గనిలో ఘనంగా సన్మానించారు. ఆర్జీ-3 ఏరియా నుండి ఆర్జీ-1 ఏరియాకు ఆయన బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అడ్రియాల గనిలో ఎస్.ఓ.ఎం రమేష్, హెచ్.ఓ.ఎం భూపాల్ రెడ్డి,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఇప్ప.గంగాధర్ రెడ్డి, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ కొమురయ్య, అధికారులు, సూపరవైజర్లు, అన్ని సంఘాల యూనియన్ నాయకులు, కార్మికులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఆర్జీ-2 ఎంవీటీసీ మెనేజర్ గా మురళీకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఎంవీటీసీ మేనేజర్ గా మురళీకృష్ణ శనివారం విధులలో చేరారు. ఆయన పదవీభాద్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి విటీసీ, యూఎమ్టీఐ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## బాధితునికి లైన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సందెవేన. బాణ య్యకు శనివారం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. హమాలీ పని చేసుకునే ఇతను ఇటీవల విధులలో ఉండగా అనుకోకుండా గ్రానైట్ రాయి పడడంతో రెండు కాళ్లు విరిగాయి. హైదరాబాదులో ఆపరేషన్ చేసుకొని వచ్చి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ క్లబ్ సభ్యులను ఆర్థిక సహాయం చేద్దామని కోరడం జరిగింది. దీనికి స్పందించి లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి బియ్యము,కిరణం సామాగ్రి ఇవ్వగా,మరి కొంతమంది సభ్యులందరు కలసి రూ.6వేల విలువ చేసే ఆర్థిక సహాయం అందించారు. ఈ సామాగ్రిని బాధితుడు బాణయ్యకు ఇంటి వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొల్మురి.శ్రీనివాస్ పటేల్, మాజీ జడ్పీటీసీ గంటా వెంకటా రమణ రెడ్డి,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, డా. మేకల శరణ్య మారుతి,దోడ్ల శ్రీనివాస్ గుప్తా,గాండ్ల మోహన్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి, కదారి. కళధర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో ఆర్టీసీ కి అధిక ఆదాయం తేవాలి

### - ఆర్ ఎం సుచరిత, డిఆర్ఎం భూపతిరెడ్డి సమావేశం

**సూర్య మంథని**

ఆర్టీసీ శ్రావణ మాసం చాలెంజ్ లో భాగంగా కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత , డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతిరెడ్డి మంథని డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరితో గేట్ మీటింగ్ నిర్వహించి శ్రావణమాసం లో శుభ ముహూర్తాలు ఉన్నందున ప్రయాణికుల కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధిక ఆదాయం తేవడానికి విలువైన సలహాలు, సూచనలను వారికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్,.అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్. ఎల్ హెచ్.శ్రీనివాస్, ఎస్ డి ఐ గోపాల్, కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పిట్టల్ల రాలుతున్న విద్యార్థులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

విద్యార్థులు పిట్టల్ల రాలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారిపై శ్రద్ధ లేకపోవడంపై మండిపడ్డ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పెద్దాపూర్ గురుకులం లో 15 రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు అనుమానస్పదంగా అస్వస్థతకు గుర్తై మరణించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా గురుకులాల వసతి గృహాలపై



పట్టింపు లేక పోవడం సిగ్గుచేటని అన్నారు. 15 రోజుల వ్యవధిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇద్దరు విద్యార్థులు మరణించడం బాధాకరమని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మర్రిమడ్లకు చెందిన ఆరవ తరగతి చదువుతున్న ఏ.అనిరుద్ అనుమానాస్పదంగా మరణించడం జరిగిందని. ఒక్కగానొక్క బిడ్డ మరణించడం పట్ల తల్లి దండ్రులు తీవ్ర శోకసంద్రంలో మునిగారని,ఇన్ని జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం,కారణమైన అధికారులను విధుల నుండి ఎందుకు తప్పించ లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల మరణానికి పూర్తి బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, కోడం వెంకటేష్, వావిలాల సాయి,రోహిత్,సాయి, అరవింద్,కస్తూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయించిన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు వంశీ గౌడ్..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రం నుండి కోదురుపాక వెళ్లే దారిలో దేశాయిపల్లి గ్రామం వరద కాలువ వద్ద ఇటీవల కురుసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కూస రవీందర్ సహకారంతో యువజన కాంగ్రెస్ బోయినపల్లి మండల అధ్యక్షుడు నాగుల వంశీ గౌడ్ రోడ్డు మరమ్మతులు చేపించరు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం త్వరలోనే బిటి రోడ్డు లేదా సీసీ రోడ్డు వేపించి సమస్య శాశ్వత పరిష్కారం చేపిస్తా అని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బోయిని ఎల్లేష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏనుగుల ప్రశాంత్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల నగేష్, మండల అధికార ప్రతినిధి ఎండీ హుస్సేన్, మండల కార్యదర్శి కళ్లపెల్లి సతీష్ మండల వంశీ పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి!

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాషా**

**సూర్య కోనరావుపేట**

నిరుపేదలకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధని కోన రావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాషా అన్నారు.కోనరావుపేట మండలం బావుసాయిపేటలో గ్రామానికి చెందిన షేక్ షాదుల్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 14 వేల విలువైన చెక్కు మంజూరుకాగా శనివారం లబ్దిదారునికి స్థానిక నాయకులతో కలిసి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ మనీ, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.చెక్కు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు లబ్దిదారులు ,గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి నందు గౌడ్, నేరెళ్ల దేవయ్య ముత్తయ్య చంద్రశేఖర్, ప్రవీణ్ తిక్కల పోశయ్య, చొక్కాల దేవయ్య, జంగం దినాకర్, షేక్ కరీం, షేక్ హైదర్ సంజీవ్ ఉషయ్య రమేష్ లు పాల్గొన్నారు.

## రుద్రవరం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

**సూర్య వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో 1 కోటి 97 లక్షల 46 వేల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ:**



విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేముల వాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయంలో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయం లో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కేర్ టేకర్ సాగరం సమత, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి..

**- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్**

**సూర్య గంభీరావుపేట**



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయుల ందరికీ భారతదేశంపై గౌరవం పెరగడానికి ఆగస్టు 15న ప్రతి ఇంటిపై పార్టీలకతీతంగా జాతీయ జెండా ఎగురవేయాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సూచించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్ పిలుపునిచ్చారు. ప్రతి బూతులో త్రివర్ణ పతాకం ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ లక్షింపురం రాజు సత్యనారాయణ రమేష్ రాజిరెడ్డి శ్రీనివాసలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై సంబరాలు

**సూర్య కోనరావుపేట**




ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మండల కన్వీనర్ కలకోట రవి, దేవరాజ్, శివరాజ్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- పి ఆర్ టి యు తెలంగాణ శాఖ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్టియు తెలంగాణ శాఖ నాయకులు రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. శనివారం పాఠశాల విద్యా సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి ని పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు టేకుమల్ల శ్రీకాంత్,సిరిసిల్ల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి సుభాష్ రెడ్డి ల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల సందర్భంగా వెబ్ ఆప్షన్స్ లో సాంకేతిక కారణాల వల్ల నష్టపోయిన ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని,జీవో 317 అలకేషన్లో నష్టపోయిన వారి విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోవాలని, బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని,ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు ఎంటిఎస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు నాయకులు తమ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## తూరక కాశీలు అందరు ఏకం కావాలి

**- తురక కాశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



%రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించనున్న జిల్లా కమిటీ ఏర్పాటు సభను జిల్లాలోని తురక కాశిలు అందరు భారీ సంఖ్యలో తరలి రావాలని తురక కాశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ పిలుపునిచ్చారు. ఈ నెల 11న ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తురక కాశ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యర్శి సయ్యద్ షరీఫ్ జిల్లాలోని పలు గ్రామాలను పర్యటించి తురక కాశిలకు ఇట్టి సభను భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రజలకు పిలుపునిచ్చారు. వారి వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షాదుల్ల, సయ్యద్ యమిన్ భాషా, అబ్దుల్ అజీజ్, షేక్ కరీం, సయ్యద్ ఉమర్ కాశిం, సయ్యద్ ముఖీం తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య కోనరావుపేట**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.శనివారం వట్టిమల్ల గ్రామానికి చెందిన బాణాల రమేష్ ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.

## హిందువులపై దాడి నిరసిస్తూ గ్రామస్తుల ర్యాలీ

**సూర్యరాయికల్**

బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామంలో యువకులు గ్రామ నాయకులు ర్యాలీ నిర్వహించారు.గ్రామం లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి హనుమాన్ ఆలయం వరకు పార్టీలకతీతంగా గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు.హిందువులపై దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు.అనంతరం బిఆర్ అంబెత్కర్ గారి విగ్రహం ముందు దాడులలో మృతి చెందిన హిందువుల ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.%ఖ%ల్సాగే 2నిమిషాలు మౌనం పాటించి మృతులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సూర్య కథనానికి స్పందన

**(మొదటి పేజి తరువాయి)**

అధికారి డాక్టర్ శ్రీనివాస్ శనివారం తిప్పాయపల్లి గ్రామాన్ని సందర్శించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామం లో నమోదైన డెంగ్యూ పాజిటివ్ కేసుల వారి ఇండ్ల నీ సందర్శించి వైద్య సిబ్బంది స్ప్రే చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది, ముఖ్యంగా దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని, వ్యాధులకు కారణమైన దోమలను వ్యాప్తి చెందకుండా ఎవరికి వారే ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఆదిలోనే వ్యాధులు ప్రబలకుండా అడ్డుకట్ట వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకొకసారి పారపోయాలని సూచించారు. సీజనల్ వ్యాధులలో ప్రమాదకరమైన వ్యాధి డెంగ్యూ, ఇది ఏడీస్ ఈజిప్ట్ మగదోమ కుట్టడం వల్ల వస్తుంది. కుట్టిన తర్వాత నాలుగు నుండి పది రోజుల మధ్యలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి, అందుకని జాగ్రత్తగా ఉండాలని దోమతెరలు, లేపనాలు వాడాలని, తలుపులు కిటికీలకు దోమ జాలీలు పెట్టుకోవాలని, నిల్వ ఉన్న నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. డెంగ్యూ పాజిటివ్ కేసుల వారి ఇంటి చుట్టు ఉండే 50 ఇండ్ల వరకు స్ప్రే చేయాలని చెప్పారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ తో పాటు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ నల్లగొండ లో జరుగుచున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పిల్లలకు ఇస్తున్న టీకాల గురించి ఏఎన్ఎం లకు తగు సూచనలు చేశారు. డ్యూ లిస్టు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ వయల్ మానిటర్ (వివిఎం), గడువు తేదీని చూసుకొని టీకాలు ఇవ్వాలని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకొని పంపించాలన్నారు. టీకాలు ఇచ్చే సమయంలో తీసుకునే జాగ్రత్తల గురించి కూడా వివరించారు. ఆశాలకు సూచనలిస్తూ ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జ్వరం ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని, ఇళ్లలోని తొట్టిలు కూలర్ డబ్బాలు ప్లాస్టిక్ డబ్బాలలో నిలువ ఉన్న నీటిని దోమలు వృద్ధి చెందకుండా పారపోయాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి అందరికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మండల వైద్య అధికారిణి డాక్టర్ పరమేశ్వరి, సిహెచ్ వో రాజశేఖర్, ఎంఎల్ హెచ్ డాక్టర్ పి.మహిపాల్, హెల్త్ సూపర్వైజర్లు అలివేలు, వెంకట నర్సమ్మ, గ్రామ పంచాయతి కార్యదర్శి బుచ్చయ్య, హెల్త్ అసిస్టెంట్లు విష్ణువర్ధన్, ఏఎన్ఎం లు వనలక్ష్మి, లత, ఆశాలు విమల తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాల దొంగ, దొంగిలించిన వాహనాలు

# కొనుగోలు చేసిన ఇద్దరు నిందితుల అరెస్ట్

**- 6 లక్షల విలువ గల 25 ద్విచక్ర వాహనాలు స్వాధీనం - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల టౌన్, గొల్లపల్లి, నిజామాబాదు జిల్లా పరిధిలోని ఆర్మూర్, కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గత కొంతకాలంగా హండిల్ లాక్ వేయని ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను, అట్టి దొంగ సొత్తును కొనుగోలు చేసిన మరో ఇద్దరు నిందితులని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి రూ 6 లక్షల విలువ గల 20 ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకున్నారు. మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం అరెస్ట్ కి సంబంధించిన వివరాలను తెలిపారు. నిజామాబాదు జిల్లా ఏర్గట్ల మండలం, గుమ్మిర్యాల గ్రామానికి చెందిన నిందితుడు మన్నే లక్ష్మన్ మద్యానికి, జల్సాలకు అలవాటు పడి, జన సంచారం ఎక్కువగా ఉండి హండిల్ లాక్




వేయని మోటార్ సైకిల్ల చోరిలకి పాల్పడేవాడు. ఈ విధంగా గత సంవత్సర%శీ% నుండి నిందితుడు జగిత్యాలలో 13, నిజామాబాద్ జిల్లాలో 7 మొత్తం 20 ద్విచక్రవాహనాలు చోరికి పాల్పడినాడు. ఈ విధంగా దొంగతనం చేసిన ద్విచక్రవాహనాలని నిందితుడు నిర్మల్ జిల్లా, మమడ మండలం, పొంకల్ గ్రామానికి చెందినా, నిందితుడు మొహమ్మద్ మోసిన్, అబ్దుల్ రషీద్, తండ్రి పేరు: ఖాదిర్, వయస్సు: 26 సం. కులం: ముస్లిం, వృత్తి: బైక్ మెకానిక్ షాప్ నిర్వహణ అనువారికి విక్రయించాడు. గత కొంత కాలంగా జరుగుతున్న ద్విచక్రవాహనాల చోరిలపై ప్రజల నుండి వచ్చిన పిర్యాదు మేరకు ప్రత్యేకంగా దృష్టిసారించి మెట్పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర్ రావు పర్యవేక్షణ లో, మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, మెట్పల్లి ఎస్సై చిరంజీవి మెట్పల్లి లోని వెంకటరావుపేట్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో ద్విచాక్రవహనం పై వస్తున్న నిందితున్ని అదుపులోకి తీసుకుని అతను ఇచ్చిన సమాచారం మేరకు మిగతా నిందితులను అరెస్ట్ చేశారు.



# ఒగ్గు కథలకు వన్నె తెచ్చిన మిద్దె రాములు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - మిద్దె రాములుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళి**

**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణంలో మిద్దె రాములు జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఒగ్గు కథలకు వన్నె తెచ్చిన మహనీయుడు మిద్దె రాములు అని కొనియాడారు. మిద్దె రాములు తన కలలతో నైపుణ్యమైనటువంటి తన కంఠంతో,తన ఓపిక తోటి అనేక కథలు అనేక సభలు సమావేశాలు నిర్వహించినప్పుడు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకునేవారని గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీ సభ నిర్వహించినప్పుడు సభ ఆలస్యమైనప్పుడు తన కథ గానంతో ఇందిరా గాంధీ వచ్చేవరకు ప్రజలను మైమరిపించారని గుర్తు చేశారు. వారు లేని లోటు మన ప్రాంతానికి తీరని లోటన్నారు. వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని, మిద్దె రాములు అడుగుజాడల్లో నడుస్తున్న వారి కుటుంబ సభ్యులను అభినందిస్తున్నానని అన్నారు. వారు తలపై బోనమెత్తి చేసే ప్రదర్శనలు ఖండాంతరాలు వ్యాప్తి చెందిందని, చాలామంది మన ప్రాంతంలో వారిని ఒక స్ఫూర్తిగా తీసుకొని ఒగ్గు కళా రంగంలో ముందుకు పోతున్నారన్నారు. కళలను ముందుకు తీసుకుపోయే కళాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు.





# నరసింహుని సన్నిధిలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూజలు

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివాహ రజితోత్సవాన్ని పురస్కరించుకొని వారు శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో వారికి స్వాగతం పలికారు. ముందుగా శ్రీ యోగానంద నరసింహస్వామిని దర్శించుకున్న వారి పేరున అర్చకులు అర్చన, అభిషేకము తదితర కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను వారు దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ వారిని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, దేవస్థాన సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ధర్మపురి క్షేత్రంలో శ్రావణమాస సందడి**



శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని ధర్మపురి క్షేత్రంలో భక్తులతో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ముందుగా పవిత్రమైన గోదావరిలో స్నానం ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం తరపున భక్తులకు ప్రత్యేక ప్రసాద కౌంటర్లు మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.



## ప్లీజ్..... సార్లు ఇటువైపు చూడరా...!?

**- ముళ్ళ పొదలు - మురికి కాలువలు**

**సూర్య, హుజురాబాద్**

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు పెరిగిన తుమ్మ చెట్లు, మురికి కాలువలతో దోమలు విజృంభిస్తున్నాయని.. ప్లీజ్ సార్లు.... తమ కాలనీ వైపు చూడాలని హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో పరిసర ప్రాంతాల కాలనీ ప్రజలు కోరుతున్నారు. బస్ డిపో పరిసర ప్రాంతంలో తుమ్మ చెట్లు బాగా పెరిగిపోయాయని, మురికి నీరు నిల్వ ఉండడంతో దోమలు ఉంటున్నాయని, వీటివల్ల కాలనీవాసులకు జ్వరాలు వస్తున్నాయని, వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## కొండచిలువను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ శివారులో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో శనివారం ఫారెస్ట్ అధికారులు కొండచిలువను పట్టుకున్నారు. అనంతరం తాటి పెల్లి బీట్ ఏరియాలోని రక్షిత అటవీ ప్రాంతంలో వదిలిపెట్టడం జరిగింది. ఇట్టి కొండచిలువను రక్షించిన వారిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి అరుణ్ కుమార్, తాటిపెల్లి బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎం సురేష్ చెల్గల్ గ్రామస్తులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# అందరం కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరిద్దాం

## - రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదు - కార్మికుల ప్రాణాల కన్నా ఉత్పత్తి ప్రధానం కాదు

## - సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్

**సూర్య సెంటినరీ కాలనీ**





బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని, రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదని, రక్షణ పై ఉన్న నియమ నిబంధనలను పాటిస్తూ అందరూ కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని సంస్థ సీఎండి ఎన్.బలరామ్ కార్మికులకు పిలుపునిచ్చారు.సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఆయన 11 ఏరియాలోని మొత్తం 40 గనులు, విభాగాలకు చెందిన రక్షణ కమిటీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ కమిటీ సభ్యులు, ఇతర రక్షణ సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పుడూ గనుల్లో మేనేజర్ల సమక్షంలోనే జరిగే ఈ సమావేశాన్ని సంస్థ సీఎండీ స్వయంగా నిర్వహించి నేరుగా సలహాలు సూచనలు స్వీకరించడం ఇదే తొలిసారి కావడంతో కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అన్ని రంగాలలో అత్యుత్తమ కంపెనీగా నిలిచినప్పటికీ ప్రమాదాల నివారణలు మాత్రం కొంత వెనకబడటం విచారకరమని, దీనికి కారణం ఎక్కువగా మానవ తప్పిదాలే అని సీఎండీ పేర్కొన్నారు. ప్రతి పనికి కొన్ని ఎస్ ఓ పి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) నిర్దేశించబడ్డాయని, వీటిని సరిగా పట్టించుకోక పోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వీటిని పాటించాలన్నారు. కార్మికుల రక్షణకు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా సౌకర్యాలు సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తున్నామని, రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సూపర్వైజర్ల, ఇతర ఉద్యోగుల కొరతను తీర్చేందుకు 1800 పోస్టులకు ఇప్పటికే నియామకల ప్రక్రియ చేపట్టామని, వచ్చే రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. తద్వారా గనుల్లో సూపర్వైజర్ల కొరత ఉండబోదని స్పష్టం చేశారు.కార్మిక కాలనీలను గేటెడ్ కమ్యూనిటీ గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. చాలామంది ఉన్నత చదువులు చదివిన యువకులు ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్నారని, అలాంటిది సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించిన వాళ్లంతా అంకితభావం, సంస్థ పట్ల కృతజ్ఞతతో పనిచేయాలన్నారు. గనిలో జరిగే ప్రమాదాల కన్నా రోడ్డు ప్రమాదాల్లో యువ కార్మికులు మృతి చెందని పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రక్షణ పై అవగాహనకు ఎంవీటీసీలలో ప్రత్యేక శిక్షణలు ఇప్పించనున్నట్లు, అలాగే ఎంవీటీసీలను ఆధునికీ కరించ నున్నట్లు తెలియజే శారు. సమావేశంలో పాల్గొన్న రక్షణ, మైన్స్ కమిటీ సభ్యులు అనేక విలువైన సూచనలు చేశారు. వారసత్వ ఉద్యోగాల కారణంగా ఉన్నత చదువులు చదివిన యువకులు సింగరేణిలో చేరారని, వీరికి గనిలో పని చేయడంలో మరింత ప్రత్యేక శిక్షణ అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సీనియర్ కార్మికులు రిటైర్ అవ్వటం వల్ల కొంత అనుభవ రాహిత్యం ఏర్పడుతుందన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు అందించాలని, గనుల్లో మరింత అధునాత ఆటోమేషన్ జరపాలని సూచించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రతి ఏరియా నుంచి మాట్లాడిన కార్మికులు సీఎండీ తో నేరుగా మాట్లాడే అవకాశం లభించడంతో భావోద్వేగాలకు గురయ్యారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), డి సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), జి వెంకటేశ్వర్ రెడ్డి( పి అండ్ పి) మాట్లాడారు. సమావేశానికి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ స్వాగతం పలికారు. జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, అన్ని ఏరియాల నుంచి జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుండి 2 లక్షల రుణమాఫీ

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఈ నెల15 నుండి 2 లక్షల రుణ మాఫీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో రుణ మాఫీ పొందిన రైతులు 248 మందికి 1 కోటి 56 లక్షలు రూపాయల నూతన రుణాల చెక్కులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాక్స్ నుండి రైతులకు భీమా సౌకర్యం కల్పించడం అభినందనీయం అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని అన్నారు. జగిత్యాల పట్టణంలో చల్ గల్ లో మార్కెట్ అభివృద్ధికి కృషి చేయటం జరిగింది అని అన్నారు.చల్ గల్,బీట్ బజార్ మార్కెట్ లతో రైతులకు ఉపయోగం అన్నారు.రైతులకు అప్పు ఉండకూడదు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో 31 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేస్తున్నారు. సహకార సంఘాలలో రైతులు డిపాజిట్ చేయటం వల్ల రైతులకు మేలు చేకూరుతుందన్నారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ లు ఉన్న పంటల్ని పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి,సందీప్ రావు, సి ఈ వో వేణు, పాక్స్ డైరెక్టర్ లు లింగన్న, శంకరయ్య, పోచమల్లయ,రాజిరెడ్డి,దేవమ్మ,రాజవ్వ,గంగా రాజం,ఆరుముల్ల గంగారం,నీలం లక్ష్మి, క్యాదాసు నాగయ్య, బోనగిరి నారాయణ,అంకం సతీష్,బొడ్డు దామోదర్,పడిగేల స్వామి రెడ్డి,భక్కషెట్టిఅంజనేయులు,,పోతునుక మహేష్,శ్రీనివాస్,కోటేశ్వర రావు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నిందితుల అరెస్టు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ శివారులోని కావేరి గార్డెన్ ప్రాంతంలో పోలీస్ వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానస్పదంగా బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా వారు ఒక బైక్ దొంగతనం చేసిన వారుగా పోలీసులు నిర్ధారించుకొని వారిని అరెస్టు చేసినట్లు సిఐ సురేష్ బాబు తెలిపారు .శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఎస్. పి అశోక్ కుమార్ ఆదేశాలతో మెట్ పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వర్ రావునేత్రుత్వములో, కోరుట్ల సి ఐ సురేష్ బాబు ఆద్వర్యములో కోరుట్ల ఎస్ఐకిరణ్ కుమార్ తన సిబ్బందితో కోరుట్ల శివారులోని కావేరి గార్డెన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన బైకుపై ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా వారు జగిత్యాల మండలం పొలాస గ్రామానికి చెందిన ఎం ఏ హర్షద్ (28) అతని అల్లుడు (మైనర్ బాలుడు) తో కలిసి కోరుట్ల పట్టణంలో ఈనెల 5న కోరుట్ల పట్టణంలో ఇద్దరు కలిసి ఒక బైక్ దొంగతనం చేసినారని వారు ఇద్దరూ కలిసి 7న రాత్రి సమయంలో కోరుట్ల మార్కెట్లో ఉండే కిరాణ%శీ% షాపులో సెటర్లు పగలగొట్టి అందులోని డబ్బులు ఎత్తుకెళ్లినారని ,ఇద్దరు కలిసి గతంలో మెట్పల్లి పట్టణంలో ఓ షాపులకు చొరబడి దొంగతనం చేయగ మెట్పల్లి పిఎస్ లో కేసు నమోదు చేసినారని, అర్షద్ గతంలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైకు దొంగతనం చేయగా అతనిపై కేసు నమోదు చేసినారని, జగిత్యాల పట్టణ పరిధిలో వివిధ సమయాలలో నాలుగు బైకులు దొంగిలించగ 4 కేసు లు నమోదు అయినాయని తెలిపారు. దీంతో నిందితులను ఇద్దరినీ శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్ఐకిరణ్ కుమార్ ని, సిబ్బందివిజయ్, ఎల్లయ్య, సత్తయ్య, సాగర్ , శ్రీనివాస్ లని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందిచినారు.



# శ్రావణమాసంలో ఆర్టీసీ కి అధిక ఆదాయం తేవాలి

## - డిపో గేట్ మీటింగ్ లో కార్మికులతో ఆర్ఎం సుచరిత, డిఆర్ఎం భూపతి రెడ్డి సమావేశం

**సూర్య మంథని**

ఆర్టీసీ శ్రావణమాసం ఛాలెంజ్ లో భాగంగా మంథని బస్సు డిపోను కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరితో గేట్ మీటింగ్ నిర్వహించి శ్రావణమాసంలో శుభ ముహూర్తాలు ఉన్నందున ప్రయాణికులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఆర్టీసీకి అధిక ఆదాయం తేవడానికి విలువైన సలహాలు సూచనలు కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఎల్ హెచ్. శ్రీనివాస్, ఎస్ డి ఐ గోపాల్, కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా న్యాయవాది పురుషోత్తం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన విద్యా వంతుడు, ఉద్యమకారుడు,న్యాయవాది అల్లే పురుషోత్తం జిల్లా ఎస్సి,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం అయ్యారు.గత ఏడూ సంవత్సరాలుగా అణగారిన దళిత వర్గాలకు, న్యాయవాదిగా చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా దళిత వర్గాలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైనందుకు రాయికల్ మండల నాయకులు, పలువురు పురుషోత్తం ను అభినందించారు.

# గల్లీ నుండి ఢిల్లీకి - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామారావు పల్లె గ్రామానికి చెందిన విద్యార్థిని పంబాల శ్రీ చందన కు ఈ నెల 15వ తేదీన ఢిల్లీ లోని ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ నుండి ఆహ్వానం అందింది.భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన దేశ భక్తుల వేషధారణ పోటీలో శ్రీచందన సుభాష్ చంద్రబోస్ వేషం ధరించి పోటీలో పాల్గొనగా,దేశ వ్యాప్తంగా 250 మందిని ఎంపిక చేయడం జరిగింది.ఎంపికైన వారితో పాటు వారి సహాయకులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వీక్షించేందుకు ఆహ్వానం అందిందని గైడ్ టీచర్ కడకుంట్ల అభయ్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ చందనను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# కోడళ్ని గెంటేసిన అత్తమామలు

**సూర్య, హుజురాబాద్.**



కొడుకు చనిపోతే కోడలిని, ముగ్గురు పిల్లలని బయటికి వేసిన అత్తమామల విషయం హుజురాబాద్ లో జరిగింది. వివరాలలోకి వెళితే.... హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన వీరగోని మొగిలి లచ్చమ్మ దంపతులకు కుమారుడు శ్రావణ్ కుమార్ కు , హనుమకొండ జిల్లా జీలుగుల గ్రామానికి చెందిన రావుల సురేందర్ మంజుల కూతురైన రవళితో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వారికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో ఒక గిఫ్ట్ షాపు నడుపుతూ జీవించేవారు. కాగా శ్రావణ్ గత ఏడాది ఆగస్టులో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. కొడుకు మరణించిన తర్వాత కోడలు రవళిని ఆమె పిల్లలను అత్తమామలు బయటికి గెంటివేశారు. కొడుకే లేడు... నీవు మాకెందుకని పంపడంతో తల్లి గారి ఇంటి వద్ద ఉండేది. శనివారం తన భర్త శ్రావణ సంవత్సరికం కావడంతో అత్తగారింటికి రావడంతో వారు తన కుమారుడి భార్య కోడలని కూడా చూడకుండా బయటికి గెంటివేసి ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. చేసేదేమీ లేక ఇంటి ముందు తన భర్త ఫోటో పెట్టుకొని సంవత్సరికం చేసుకుంది. ఈ దృశ్యాన్ని చూసిన చుట్టుపక్కల వాళ్లు మానవత్వం లేని మనుషుల చర్యల గురించి ముక్కున వేలేసుకున్నారు.